# పరమాణువును సంకేత రూపంలో సూచించుట

ignitephysics.weebly.com

**పరమాణువులు మరియు వాటి ఐసోటోపులను ఈ క్రింది పద్ధతిలో సూచిస్తారు.**




## పరమాణు సంఖ్య :

ఒక పరమాణువు యొక్క కేంద్రకములో ఉన్న ప్రోటానుల సంఖ్యను ఆ పరమాణువు యొక్క పరమాణు సంఖ్య అంటారు. (లేదా)

ఒక పరమాణువు లో ఉన్న ఎలక్ట్రానుల సంఖ్యను ఆ పరమాణువు యొక్క పరమాణు సంఖ్య అంటారు.

దీనిని "Z" అనే ఆంగ్ల అక్షరముతో సూచిస్తారు. **$Z = n(p)$**

ఒక తటస్థ పరమాణువుకు ఎలక్ట్రానుల సంఖ్య మరియు ప్రోటానుల సంఖ్య సమానంగా ఉంటుంది.

ఎలక్ట్రానుల సంఖ్య మరియు ప్రోటానుల సంఖ్య సమానంగా ఉంటే ( $n(p) = n(e)$ ), అది పరమాణువును సూచిస్తుంది.

ఎలక్ట్రానుల సంఖ్య మరియు ప్రోటానుల సంఖ్య సమానంగా లేకుంటే ( $n(p) \neq n(e)$ ), అది అయానును సూచిస్తుంది.

$n(p) < n(e)$ అయితే, అది ఋణ అయానును అనగా ఆనయానును సూచిస్తుంది.

$n(p) > n(e)$ అయితే, అది ధన అయానును అనగా కాటయానును సూచిస్తుంది.

## పరమాణు ద్రవ్యరాశి సంఖ్య:

పరమాణువులో ఉండే న్యూక్లియానుల సంఖ్యను ఆ పరమాణువు యొక్క ద్రవ్యరాశి సంఖ్య అంటారు. (Or)

పరమాణువులో ఉండే ప్రోటానుల మరియు న్యూట్రానుల మొత్తం సంఖ్యను ఆ పరమాణువు యొక్క ద్రవ్యరాశి సంఖ్య అంటారు..

దీనిని "A" తో సూచిస్తారు. **$A = Z + N$**

పరమాణు ద్రవ్యరాశి సంఖ్య = న్యూక్లియానుల సంఖ్య

A = ప్రోటానుల సంఖ్య + న్యూట్రానుల సంఖ్య

$A = n(p) + n(n_0)$

$A = Z + N$

పరమాణు ద్రవ్యరాశి సంఖ్య అనేది సంబంధిత పరమాణు ద్రవ్యరాశికి దగ్గరగా ఉండే సంఖ్యాత్మక పూర్ణాంకము.

న్యూట్రానుల సంఖ్య **$N = A - Z$**

## ఉదాహరణ :

| పరమాణువు | ఎలక్ట్రానుల సంఖ్య | ప్రోటానుల సంఖ్య (Z) | పరమాణు ద్రవ్యరాశి సంఖ్య (A) | న్యూట్రానుల సంఖ్య N= A-Z |
|---|---|---|---|---|
| $_{9}F^{19}$ | 9 | 9 | 19 | 19 – 9 = 10 |
| $_{11}Na^{23}$ | 11 | 11 | 23 | 23 – 11 = 12 |
| $_{26}Fe^{56}$ | 26 | 26 | 56 | 56 – 26 = 30 |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com